# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 23 అక్టోబర్ 2024

తెలంగాణ ప్రాంతీయం


# ధాన్యం సేకరణకు అన్నీ ఏర్పాట్లు

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
**అక్టోబర్ 22 నినాదం న్యూస్:**
ధాన్యం సేకరణకు అన్నీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరేర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు కలెక్టరేట్ సమావేశము హాలు నందు వానా కాలం 2024 -25 దాన్యం కొనుగోళ్లపై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాల్ గ్రేడ్ -ఎ రకానికి రూ 2320 సాదారణ రకానికి రూ .2300, సన్న రకానికి అధనంగా రూ 500 చెల్లించడం జరుగుతుందని, కొనుగోళ్ళు కేంద్రాల వారు సన్న రకం ధాన్యం గుర్తించడంలో ఎఇఓ, ఎఓ వ్యవసాయ అధికారుల సహకారము తెసుకోవాలని అన్నారు. కొనుగొలు కేంద్రాల యందు సన్న ధాన్యం, దొడ్డ దాన్యం వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రం లో సన్న దాన్యం నింపు గొనె సంచులకు ఎర్ర దారంతో కుట్టి వేయాలని, "అనే అక్షరం ముద్రించాలని, దొడ్డ దాన్యం నింపు గొనె సంచులకు ఆకుపచ్చ దారం తో కుట్టి వేయాలని, సన్న దాన్యం దొడ్డ దాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలనీ, జిల్లా లో మొత్తం 130 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 18 సన్నరకం ధన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు ఒకే కేంద్రంలో కొనుగోలు చేయడం కుదరదని అన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసు కోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ వరి దాన్యం సేకరణ జరగాలని అన్నారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాల లో సన్న రకం, దొడ్డు రకం ఏ విదంగా గుర్తించాలనే విధానం అవగాహన కల్పించారు. సమావేశంలో, అదనపు కలెక్టర్ లింగ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్డిఓ శ్రీనివాస్, డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎంసిఎస్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, మార్కెట్టింగ్ అధికారి సారంగా పాని, డిసిఓ నాగలింగాచారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ , ఐకేపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి



**మణుగూరు అక్టోబర్ 22 (నినాదం న్యూస్) :**
గిరిజనుల ఆరాధ్య దైవం హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్ 84 వర్ధంతి సభలను మంగళవారం మణుగూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు అంబేద్కర్ సెంటర్లో నెలకొల్పిన కొమరం భీం విగ్రహానికి పలువురు రాజకీయ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అమరుడు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరం భీమ్ ఆశయాలుత్యాగాలు గిరిజనుల గుండెల్లో శిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని అన్నారు. తెలంగాణ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ గిరిజన హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన మహాయోధుడని ఆయన అభివర్ణించారు. ఆనాటి కాలంలో నిజాం పాలకులు ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ పన్నుల భారంతో అతలా కుతలం చేస్తున్న వారిపై యుద్ధం ప్రకటించిన యోధుడు కొమరం భీమ్ అని అన్నారు. పన్ను కట్టని గిరి జనుల భూములను లాక్కుంటూ వారి హక్కు లను కాలరాస్తున్న నిజాం నవాబు పరిపాలనను వ్యతిరేకంగా పోరాటం చేసిన కొమరం భీమ్ ఎన్నటికీ అమరుడినేని అన్నారు. నేటి గిరిజన యువత కొమరం భీమ్ ఆశయాలు ఆయన చూపిన మార్గాలను ఎంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కొమరం భీమ్ చూపించిన బాట భావితరాల గిరిజనులకు పూలబాటగా మారనున్నదని ఆయన అన్నారు. కొమురం భీం లో స్వార్థం అణిచివేయడం దుర్మార్గం లాంటి దుష్ట గుణాలు లేని మహా యోధుడు కొమరంభీమ్.నిస్వార్థంగా గిరిజన హక్కుల కోసం ఆయుధంబుని తిరుగుబాటు చేసిన మహాయోధుడని ఆయన అన్నారు. అత్యధిక శాతంగా గిరిజనులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**కొమరం భీమ్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు**



కొమరం భీమ్ 84వ వర్ధంతి సభలను మణుగూరులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. కొమరం భీమ్ ఆసియా సాధన కోసం ప్రతి గిరిజనుడు పోరాట యోధుడిగా మారాలని అని పిలుపునిచ్చారు. గిరిజన హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన మహా యోధుడు కొమరం భీమ్ అని పేర్కొన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేస్తూ వీర మరణం పొందిన మహాయోధుడు కొమరం భీమని అన్నారు. కొమరం భీమ్ చూపించిన ఆశయ సాధన కోసం గిరిజన యువత అంతా ఐక్యం కావాలని అని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన హక్కులు చట్టం నిర్వీర్యం కాకుండా ప్రతి గిరిజన యువత ముందుండి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాస్తున పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన సంఘాల్లో ఉన్న సైదాంతిక విభేదాలను విడనాడి ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు. నేటి గిరిజన యువత కొమరం భీం ఆశ సాధన కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం



**- విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి**

**కొడంగల్ అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యాశాఖ ఛైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని కడ కార్యాలయంలో కడ అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా విద్యాధికారి రేణుక దేవిలతో సమావేశమైన తాను అధికారులతో మాట్లాడుతూ కొడంగల్ పట్టణం ఎడ్యుకేషనల్ హబ్ గా రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం విద్యావ్యవస్థలో పూర్వ ప్రాథమిక, ఉన్నత విద్యలో తీసుకురావాల్సిన మార్పుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. దేశ,రాష్ట్ర, సర్వతోముఖాభివృద్ధిలో విద్యావ్యవస్థ ప్రధానమైనదని అలాంటి విద్యలో ప్రమాణాలు మెరుగుపరచాలనీ ఆయన అన్నారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే, ఆ విద్యార్థి రేపటి తరానికి ఉపయోగకరమైన వ్యక్తి గా ఎదుగుతాడనీ,దేశానికి రాష్ట్రానికి ఉపయోగం ఉంటుందని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పుల్లో విద్యాధికారులు, శక్తవంచన లేకుండా కృషిచేయాలని ఆయన సూచించారు. అనంతరం పట్టణం లోని బాలికల వసతి గృహం, బాలుర వసతి గృహాలను పరిశీలించారు. వసతి గృహాల్లో ఎలాంటి లోపాలు ఉండరాదని,మౌళిక సదుపాయాలు కల్పించాలని, వార్డెన్లకు సూచించారు.

చలికాలం ప్రవేశిస్తున్న సందర్భంగా చలిని తట్టుకునేందుకు విద్యార్థులకు నాణ్యమైన దుప్పట్లు, బెడ్ సీట్లు వంటివి అందివ్వాలనీ సూచించారు. ఈకార్యక్ర మంలో విద్యాకమిషన్ సభ్యులు పిఎల్ విశ్వేశ్వర రావు, సిహెచ్ వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# కొడుకు మరణం తట్టుకోలేక గుండెపోటుతో తల్లి మృతి



**ఇల్లందు,అక్టోబర్22(నినాదం న్యూస్):**
కొడుకు మరణం తట్టుకోలేక ఓ తల్లి గుండె ఆగిపోయింది. కనిపెంచిన కొడుకు ఇక లేదని తెలిసి తట్టుకోలేకపోయింది. కొడుకు మరణ వార్త విని దూర ప్రాంతం నుండి కడసారి చూసేందుకు వచ్చి తాను కూడా తనువు చాలించింది. ఈ విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో సంభవి ంచిన తల్లి కొడుకుల హఠాన్మరణం ఆ ఇంటిని తీరని విషాదంలో ముంచేసింది. పట్టణం లోని జగదాంబ సెంటర్ సీతారామ టాకీస్ వెనకాల పీర్ల ఆసర్ ఖానా మాలిక్ పసుపులేటి నరేందర్ సోమవారం ఉదయం హఠాన్మరణం పొందారు. దీంతో కుటుంబ సభ్యులు తల్లి సులోచన(86)ను అంతక్రియలకు మంగళవారం మరో కుమారుడు వైజాగ్ నుంచి ఇల్లం దుకు తీసుకొచ్చారు. కొడుకు పార్థివ దేహాన్ని చూసి తట్టుకోలేక తీవ్ర మనోవేదనతో బోరున విలపిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికి ప్రయోజనం లేక ఆమె గుండె ఆగిపోయింది. ఒకే కుటుంబంలో తల్లికొడుకులిద్దరూ ఒకేసారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులంతా శోకసంద్రంలో మునిగిపోయారు.

# విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు అందజేత

**కొడంగల్ అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సతీష్, తారక్, పుండరీకాక్ష ల సహకారంతో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో20 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు ఉచితంగా అందించినట్లు విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసి ంచే బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థు లు ఎన్ఎంఎంఎస్ పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం ప్రతిఏటా స్కాలర్ షిప్ అందిస్తుందనీ, ప్రభుత్వం అందించే స్కాలర్ షిప్ ఉన్నత విద్యలభ్య సించడానికి ఉపయోగ పడుతుం దనీ, ఈవిధంగా విద్యార్థులను ప్రోత్సహించేం దుకు మావంతు సహకారం అందిస్తున్నామని, విద్యార్థులు వాటిని ఉపయోగించుకుని, ప్రభుత్వం అందించే పలురకాల అవకాశాలను అందిపుచ్చుకుని, లక్ష్యం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు బాకారం చంద్రశేఖర్, గౌరారం గోపాల్, అనిల్ కుమార్, బాకారం మల్లయ్య, రాములు, ప్రశాంత్,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# లింక్ రోడ్ల ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం : ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్ )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని లింకు రోడ్ల పనులపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా చేపట్టవలసిన అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లింకు రోడ్ల అభివృద్ధితో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు దూరం తగ్గుతుందన్నారు. లింక్ రోడ్డు పనుల అభివృద్ధిపై అధికారులు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎవ్వరికీ అసౌకర్యం కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి, టిపిఎస్ రమేష్, న్యాక్ ఇంజనీర్ జయశ్రీ , విజయ్ కుమార్, విట్టలయ్య, హెచ్ఆర్డి సిఎల్ అధికారులు జెరేమయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్లావత్ కోవేల నాయక్‌కు కన్నీటి వీడ్కోలు



**మహేశ్వరం, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్ మామ మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామపంచాయతీకు చెందిన రాత్లావత్ కోవేల నాయక్ (70)కు కన్నీటి వీడ్కోలు పలికారు. కోవేల నాయక్ అంత్యక్రియలు రామచంద్రగూడ తండా ఆవరణలో నిర్వహించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను మంగళవారం మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన బంధువులు స్నేహితులు కళాకారుల ఆశ్రు నాయానాల మధ్య పార్థివ దేహాన్ని తండా ఆవరణ శ్మాశానవాటికకు తరలించారు. తన భౌతిక కాయాన్ని పెద్ద సంఖ్యలో వచ్చి మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కాత్రావత్ దేవులా నాయక్, మాజీ సర్పంచ్ మెగావత్ రాజు నాయక్, నాయకులు, పెద్దలు పాండు యాదవ్, నాయకులు అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్దలు నాయకులతో కలిసి భౌతిక కాయాన్ని దర్శించుకుని నివాళులర్పించారు. ఆయన కుమారులు, కుమార్తెలు సీనియర్ నాయకులు కోవేల నాయక్ వినలేని సేవలు చిరస్మరణీ యమని అనుబంధాన్ని గుర్తు గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు వచ్చి అంత్యక్రియల కొనసాగించారు. మాజీ మంత్రి మాట్లాడారు . కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారోత్సవం



**మహేశ్వరం, అక్టోబర్ 21 (నినాదం న్యూస్)**
400 ఏళ్ళ సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత కలిగిన ప్రముఖ దేవాలయం శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి దేవాలయం చైర్మన్‌గా కుంచారపు సురేష్ (సురేంద్ర కుమార్) ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. మంగళవారం నాడు నిర్వహించిన డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కె ఎల్ ఆర్) మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్

మహేశ్వరం, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)
నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకా డిండి మండలం చెరుకుపల్లి గ్రామం పరిధిలోని హర్ష ఫామ్ లాండ్‌లో ముఖ్య అతిథులుగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ మంగళవారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికత స్వామి వారి ఆశీర్వాదంతో సమాజ సేవలో ప్రజలందరికీ అవసరానికి మంచినీరు సరఫరా చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు అభివృద్ధి పనులలో భాగంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం. బిక్షపతి, పి. కృష్ణ నాయక్, వెంకటరమణ నాయక్ వెంకట్ రామ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్, మోహన్ నాయక్, రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్, మహేష్ నాయక్, అభిమానులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**- అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు**
**- అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు దిగులు చెందద్దు**
**- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 22 (నినాదం న్యూస్ )**
మెదక్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన ధాన్యం పూర్తిగా తడిసిందని... అట్టి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం అన్నారు. మెదక్ జిల్లాలో ఎంత మేరా ధాన్యం తడిసిందో వ్యవసాయశాఖ అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారని, అట్టి నివేధికలను ప్రభుత్వానికి అందజేస్తామని పేర్కొన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు ఎవరు కూడా దిగులు చెందవద్దని ఆయన సూచించారు.

# మాలల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి



**చేవెళ్ల అక్టోబర్ 22, (నినాదం న్యూస్)**
ఈ నెల 27న నాగర్ కర్నూల్ నిర్వహించ తలపెట్టిన హలో మాల ఛలో మాలల ఆత్మ గౌరవ సభ విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, సమత సైనికులు జిల్లా అధ్యక్షులు రామస్వామి, పిలుపునిచ్చారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఎనికేపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 27న జరగబోయే మాలల ఆత్మగౌరవ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల నగర్ కర్నూల్ 27 న జరగబోయే మాలాల ఆత్మగౌరవ సభకు మాలలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సమత సైనిక రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ రామచంద్రయ్య, సంఘాల సభ్యులు విజయ్, ఎంకేపల్లి జై భీమ్ యూత్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్, సెక్రటరీ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్,సభ్యులు అభిలాష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంతరెడ్డి**



**మహేశ్వరం, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను ప్రజలు చిరస్మణీయంగా గుర్తుంచుకుంటారని మహేశ్వరం నియోజకవర్గం ఏసీపీ పి. లక్ష్మి కాంతా రెడ్డి అన్నారు. ప్రపంచ మంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల కోసం త్యాగాలు చేస్తున్న పోలీసులకు సానుభూతి, గౌరవం చూపించడం మనందరీ బాధ్యత అని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఎసిపి లక్ష్మీ కాంత రెడ్డి అన్నారు. పోలీసులుగా బాధ్యతలు నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.

# రహదారిపై గుంతలు పూడ్చేదెప్పుడు?

**మహేశ్వరం, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
డిండి (గుండ్లపల్లి) దేవరకొండ ప్రధాన రహదారి లోని గోనుకల్ మూల మలుపు బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతలతో వాహన దారులు అవస్థలు పడుతున్నారు. ఈ రహదారిపై డిండి నుంచి చెరుకుపల్లి, దేవరకొండ, మల్లేపల్లి, నాగార్జునసాగర్, హాలియా, గుంటూరు, విజయవాడ వైపు ప్రతీరోజు ఆర్టీసీ బస్సులు, కార్లు, లారీలు, ద్విచక్ర వాహనాలు వందల సంఖ్యలో వెళ్తుంటాయి. వర్షాలు పడితే నీటితో నిండిన గుంతలు కనబడక ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారని, అధికారులు మరమ్మతు చేపట్టాలని వాహనదారులు, గ్రామస్థులు కోరుతున్నారు.



# పాల్వంచలో మహా సుదర్శన యాగం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**
పాల్వంచలోని హెచ్ కన్వెన్షన్ హాల్ నందు గత మూడు రోజులుగా రాజాశ్యామలాంబ సహిత శత చండీ పూర్వక మహా సుదర్శన యాగం జరుగుతోంది. అందులో భాగంగా కందాళ సింహాద్రి ఆనందకుమార్, ఇంద్రగంటి చైతన్య బ్రహ్మత్వంలో బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం ప్రధానార్చకులు కొడమంచిలి సత్యనారాయణ శర్మ పర్యవేక్షణలో వేద పండితులచే అత్యంత వైభవోపేతముగా 11 రోజుల పాటు పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 3వ రోజు మంగళవారం ఉదయం 11 గంటలకు 150 మంది మహిళలతో సౌందర్యలహరి సాహస్ర పారాయణం భక్తి శ్రద్ధలతో ఆలపించారు. తదుపరి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ పారాయణంలో మహిళలు కొణిజర్ల కవిత, బచ్చుహరీశ, కొప్పరపు నాగ, కోలాటం శ్రీలక్ష్మి, వారణాసి ధనలక్ష్మి, పసుమర్తి నిర్మల, అంగునూరి కల్పన, రంగా సుష్మా, కొప్పరపు శ్వేతా, గర్రె వీరమ్మ, సుమ, సుజాత, కృష్ణవేణి, కొప్పరపు సునీత, శ్రీదేవి, గర్రె కల్యాణి, గడ్డల కల్యాణి, స్రవంతి, తేజా, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సంఘమిత్రకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి అక్టోబర్ 22 నినాదం న్యూస్**
ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సంఘమిత్ర ను మండల పరిధిలోని జాకారం గ్రామం ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రకృతి ప్రేమికులు షేక్ మహమూద్ పాషా ఇటీవల కాలంలో ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్గా సంఘమిత్ర బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి, ఆశ వర్కర్లు సత్యవతి, రాంబాయి, రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్ బాబు, విశ్వనాథం, హెచ్ఇ తదితరులు పాల్గొన్నారు.

# జాకారం పాఠశాలలో వైద్య శిబిరం

**ఆళ్లపల్లి అక్టోబర్ 22 నినాదం న్యూస్**
మండల పరిధిలోని జాకారం ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో ప్రభుత్వ వైద్య అధికారి సంఘమిత్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యురాలు తగిన మందులు ఇచ్చి వారి ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్ బాబు, ఏఎన్ఎం సావిత్రి, విశ్వనాథం, ఆశ వర్కర్లు సత్యవతి, రాంబాయి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# మత్తుకి బానిసలు అవ్వకండి

**- అవసరం అయితే పోలీస్ సహాయం తీసుకోండి**
**- ఖమ్మం సిపి సునీల్ దత్**



**సత్తుపల్లి అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
మత్తు పదార్థాలకు బానిసలు అవ్వకండి అని ఖమ్మం సిపి సునీల్ దత్ అన్నారు. మంగళవారం నాడు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమం సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పాల్గొని పోలీస్ స్టేషన్లో ఉన్న ప్రకృతి వనంలో మొక్కని నాటి ప్రక్కనే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి వల్ల సమాజానికి, వ్యక్తిగత జీవితంలో దుష్ప్రభావాలు తమకు తెలియకుండా ఎలా జరుగుతాయో తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలు అమ్మే వారిపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాల వలన పిల్లలు పాడవుతున్నారని, కొంతమంది సంఘ విద్రోహ శక్తులు డబ్బుల కోసం డ్రగ్స్ చిన్న పిల్లలకి అలవాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చిన్నపాటి కిక్ కోసం కొనడం మొదలు పెడితే బానిసలు అవుతారని,డ్రగ్స్ అమ్మేవాళ్ళకి డబ్బు కావాలంటే వేరే రాష్ట్రాల లో ఉండి వ్యాపారం చేసుకోవాలని, యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారని అలాంటి చర్యలను ఉక్కు పాదంతో అణిచివేస్తామని అన్నారు. తల్లి తండ్రులు పిల్లల పై అవగాహన కలిగి ఉండాలని. పిల్లలను ఎల్లప్పుడూ గమనించాలని సూచించారు. పిల్లల ప్రవర్తనను, చేసే కార్యక్రమాలను గమనించాలని హెచ్చరించారు. వారి ప్రవర్తనలో ఏదైనా మార్పు ఉందని అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మరకద్రవ్యాలకు అలవాటు పడిన వారు మొదటిగా తమ ఇంట్లోనే చిన్న చిన్న దొంగతనాలు చేస్తారని అధిక ఖర్చులు పెడతారని తెలిపారు. గతంలో గంజాయి అమ్మిన వారిపై, సేవించిన వారి పై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారికి ఈ సమావేశం వేదిక నుండి హెచ్చరిక జారీ చేశారు. గంజాయి వినియోగదారులకి చివరి అవకాశం ఇది అని, ఇంకోసారి దొరికితే ఖచ్చితంగా కేసు నమోదు చేస్తామన్నారు. గంజాయి కేసులో ఇరుక్కుంటే జీవితం నాశనం అవుతుంది, ఉద్యోగం రాదు, పాస్ పోర్ట్ రాదు ,పెళ్లి కూడా కాదని , జర్నలిస్ట్ లు సమాజం లో ముఖ్య భూమిక పోషించాలని సూచించారు. జర్నలిస్ట్ లకు ఏదైనా సమాచారం అందితే సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయి వినియోగదారులను కేసుల్లో నుండి బయటకి తీసుకురావటం అనేది మానవతా దృక్పథంతో తీసుకుంటున్న నిర్ణయం అని తెలిపారు. గంజాయి అమ్మక దారులను అసలు వదిలిపెట్టే ప్రసక్తే లేదని వాళ్ళని కఠినంగా శిక్షిస్థాం అని హెచ్చరించారు. గంజాయి కి బానిసలు అవకుండా ఇతర వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. వినియోగదారులు కూడా మాదక ద్రవ్యాల నియంత్రణకు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి రఘు, సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్, సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కల్లూరు వి.య్యం బంజర ఎస్సైలు, పలు స్వచ్ఛంద సంస్థ నాయకులు, వినియోగదారుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు వారు, మహిళా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు

**హామీల జాప్యంతో పెరుగుతున్న అసహనం - సీపీఐ(ఎం)**

**కారేపల్లి అక్టోబర్ 22 నినాదం న్యూస్:**
ప్రజాఉద్యమాల తోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను అడ్డుకోవచ్చని ప్రజావ్యతిరే విధానాలపై ప్రజాఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో దాసరి మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని మరచి మతతత్వ పోకడలతో ప్రజల మధ్య ఉద్రిక్తలు పెంచుతుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యుడు సతమతమవుతూ మోడీ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. దాని నుండి దారిమళ్లించటానికి బీజేపీ మతరాజకీయాలను రాజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో జాప్యంతో లబ్ధిదారులలో అసహనం పెరుగుతుందన్నారు. రైతు భరోసా, రుణమాఫీపై స్పష్టమైన ప్రకటనలు రాక రైతులు పెట్టుబడుల కోసం అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే రైతు



భరోసా వేయాలని, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్ల పైకం పెంపు, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఇండ్ల పక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. సీపీఐ(ఎం) మూడెండ్లకు ఒక సారి ప్రజాస్వామ్యయుతంగా గ్రామ స్ధాయి నుండి కేంద్ర స్ధాయి వరకు కమిటీలు ఎన్నుకుంటుందన్నారు. ఇప్పటికే గ్రామశాఖ అయ్యాయని, మండల మహాసభలు నిర్వహణకు సన్నహాకాలు చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 9,10 తేదిలలో మహాసభలను అమరజీవి దమ్మాలపాటి వెంకటయ్య నగర్లో అమరులు భూక్యా జగ్యా, రేపాకుల లాలయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు సంబంధించి ఈనెల 25న సన్నహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేధావలు, ప్రజాసంఘాల నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, నాయకులు తేజావత్ చందర్, సైదులు, బన్సీ,. బాలు. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి అయోడిన్ సూక్ష్మ పోషకం అవసరమే

**- డాక్టర్ దుర్గాభవాని**

**పినపాక (అక్టోబర్ 22)నినాదం న్యూస్**
అయోడిన్ ఉప్పును వాడాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గా భవాని అన్నారు. మంగళవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలింతలకు, ఆశాలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయోడిన్ ఉప్పు వాడకం వల్ల కలిగే లాభాలను వివరించారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల పిల్లల్లో సరైన పెరుగుదల, సంగ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు.అయోడిన్ లోప రుగ్మతల బారిన పడ్డవారు రక్త పరీక్షలు చేయించుకొని వైద్యులు సూచించిన విధంగా మందులు వాడాలన్నారు.అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధులు, అయోడిన్ ఉప్పు వాడటం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యా నికి సమతుల ఆహారం అవసరమని, ముఖ్యంగా అయోడిన్ అనే సూక్ష్మ పోషకం చాలా ముఖ్యమైందని తెలియజేశారు.



ఆహారంలో అయోడిన్ లోపం వలన గర్భవతుల్లో గర్భస్రావాలు, మాతృ శిశు జననాలు, అంగ వైకల్యంతో శిశువులు పుట్టడం జరుగుతుందని తెలియజేశారు. అన్ని కూర గాయలు, ఆకు కూరల్లో అయోడిన్ సూక్ష్మ పోషకం లభిస్తుందన్నారు. అయోడిన్ ఉప్పు ప్యాకె ట్పై నవ్వుతున్న సూర్యుడు గుర్తు ఉంటుందని, తయారైన తర్వాత ఆరు నెలల్లో వాడాలని, మూత ఉన్న డబ్బాలో నిల్వ ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల**

**మహేశ్వరం, అక్టోబర్ 22(నినాదం న్యూస్)**



ప్రజల సమస్య పరిష్కారానికి అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమ ఫలాన్ని అందించి మలక్ పేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా అన్నారు. మంగళవారం నియోజకవర్గం చంచలగూడ మూస మియా మసీదు వీడీసీ రోడ్డు ప్రారంభించారు. ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండి సైఫుద్దీన్ షఫీ, అబ్రర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు సభ్యులు పెద్దలు పరిసర ప్రాంతాల్లో పాదయాత్రలో భాగంగా ప్రచారంలో ఇంటింటికి డివిజన్ బస్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చ దిద్దడమే లక్ష్యంగా కార్యకర్తలు సభ్యులు ఎంఐఎం యాక్టివ్ సభ్యులతో కాలనీలలో పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలల డివిజన్ పరిధిలోని సిసి రోడ్డు, డ్రైనేజీ, పలు అభివృద్ధి ప్రతి ఒక్కరూ అత్యధిక భారీ మెజారిటీతో ఎంఐఎం పార్టీ అద్దంకి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరాన్ని ఆదర్శంగా దిద్దడంలో ఎంఐఎం అధినేత అసహుద్దీన్ ఓవైసీ ఆదేశమేరకు ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని నాయకులకు ఓటర్లకు కార్యకర్తలకు సభ్యులకు పెద్దలకు విజ్ఞప్తి చేశారు. హైటెక్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులు కార్పొరేటర్లకు ఎమ్మెల్యేకు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రజలలో ఉండి ప్రజల సమస్య తలెత్తకుండా నేనున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మలక్ పేట నియోజకవర్గం కార్పొరేటర్లు , సీనియర్ నాయకులు, టి జి ఎస్ ఎస్ పి డి సి ఎల్, జిహెచ్ఎంసి శానిటేషన్ హార్టికల్చర్, ఎంటమాలజీ, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి, పోలీస్ అధికారులు, సిబ్బంది కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

**- కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ అక్టోబర్ 22( నినాదం న్యూస్)**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వానాకాలం సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా కుల్చారం మండలం రంగంపేట ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 497 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఇప్పటివరకు వరకు(255) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, మిగిలిన సెంటర్స్ పూర్తిస్థాయిలో రాబోవు రోజుల్లో రైతులకు అందుబాటులోకి వస్తాయని వివరించారు రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూామెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు మెదక్ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్ నుంచి 28 లక్షల గన్ని బ్యాగ్స్, గోడౌన్స్ నుంచి 3 లక్షల నూతన గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచామన్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాలకు అవసరమాకు గన్ని బ్యాగ్స్ కొరకు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ప్రణాళిక బద్ధంగా అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మలక్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**మహేశ్వరం, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**



ఓల్డ్ మలక్ పేట్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎండీ సైఫుద్దీన్ షఫీ అన్నారు. హైదరాబాద్ ఎంఐఎం అధినేత ఎంపీ అసవుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ అబ్దుల్లా బలాల ఆదేశం అసారంగా డివిజన్ పరిధిలోని కాలనీ పరిసర ప్రాంతాలను వి డి సి సి రోడ్డు ను ఆయన పరిశీలించి మాట్లాడారు. డ్రైనేజీ, మంచినీటి సరఫరా, సీసీ రోడ్డు, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని సూచించారు. స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు సిబ్బంది కార్యకర్తలు అభివృద్ధి చేయాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తర్వాత కాలనీ పరిసర ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తీయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ మరమ్మతులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. డివిజన్ పరిధిలోని ఇలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కార్పొరేటర్ కోరారు. డివిజన్ ఆవరణలో ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి మండలంలో పర్యటిస్తున్న శిక్షణ ఐఏఎస్‌లు

**- స్వయం సహాయక సంఘాల పనితీరుపై ఆసక్తి**



**కారేపల్లి అక్టోబర్ 22 నినాదం న్యూస్:**
కారేపల్లి మండలంలో శిక్షణ ఐఏఎస్ పర్యటిస్తున్నారు. ఐదు రోజుల పాటు రాజస్థాన్, డిల్లీ, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాలకు చెందిన శిక్షణ ఐఏఎస్‌లు మండలంలో పర్యటించనున్నారు. మంగళవారం మండలంలోని ఆల్యా తండాలో స్వయం సహాయక సంఘం సభ్యుల తో శిక్షణ తేజస్విని తబాని, అనితామీనా, వైభవ్‌మీనా, అల్టామాష్‌ఘాజీ, విపుల్ సింఘాల్ సమావేశమైనారు. సంఘాల మహిళలు స్వయం ఉపాధి తీసుకుంటున్న రుణాలు, లింకేజీ, స్త్రీనిధి రుణాలు వాటిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు. తిరిగి ఎలా చెల్లిస్తున్నారో అడిగి తెలుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇస్తున్న విద్య, పోషకాహారం పై ఆరా తీశారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించి అభినందించారు. శిక్షణ ఐఏఎస్‌ల వెంట ఎంపీడీవో సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, ఏపీవో సుధీర్, ఐకేపీ సీసీ లు ఉన్నారు.

## 50 కుటుంబాలకు చీరలు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేత గౌసుద్దీన్



**కారేపల్లి అక్టోబర్ 22 నినాదం న్యూస్**
సింగరేణి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు గౌసుద్దీన్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా నిరుపేదల కుటుంబాలలో ఆనందాన్ని చూడాలని 50 కుటుంబాలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోమందుల రాములు, కలియుల్ల ఖాన్, ముఠా మేస్త్రి కొప్పుల వెంకటమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక రోడ్డు వేయాలని ఎమ్మెల్యేకు వినతి

**కారేపల్లి అక్టోబర్ 22 నినాదం న్యూస్..**
కారేపల్లి లో ఎస్సీ స్మశాన వాటికకు వెళ్ళు రహదారి నిర్మాణం చేయాలని, వసతులు కల్పించాలని కోరుతూ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) ఆధ్వర్యంలో నాయకులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణం కోసం హామీ ఇచ్చారు. రహదారి నిర్మాణానికి కొలతలు వేసి పంపాలని సూచించారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో స్మశాన వాటికకు వెళ్ళురహదారిని కొలతలు వేశారు. ఈకార్యక్రమంలో మేదరి వీరప్రతాఫ్, ఆదెర్ల రాములు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకలు బాచుపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద లబ్ధిదారులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, అశోక్ కుమార్, రవీందర్ బాబు, జయ రాజు, మోహన్, అశోక్ రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు. ప్రగతి నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థిని, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ నీరుడు యాదగిరి గారు, కేసిఆర్ వీరాభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, మైనారిటీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ సలీం పాషా, 23వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంకురి కురుమూర్తి గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఆర్‌పిఎఫ్ పాఠశాలలో బాంబు కలకలం

**- గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు**
**- విద్యార్థులను క్షేమంగా ఇంటికి తరలించిన స్కూలు యాజమాన్యం**
**- బాంబూ స్క్వాడ్ తో అణువనువు తనిఖీ చేస్తున్న పోలీసు బలగాలు**

**జవహర్ నగర్, అక్టోబర్ 22, (నినాదం న్యూస్)**
జవహర్ నగర్ కార్పొరేషన్ లోని సీఆర్పీఎఫ్ పాఠశాలలో బాంబు కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి 11:44 నిమిషాలకు సీఆర్పీఎఫ్ పాఠశాల ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు సందేశం పంపారు. పోలీసు నిఘా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం జవహర్నగర్ కార్పొరేషన్‌లోని సీఆర్పీఎఫ్ పాఠశాలకు అగంతకులు పాఠశాల గదుల్లో బాంబులు అమర్చామని మెయిల్ ద్వారా సందేశం పంపారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన యాజమాన్యం మెయిల్ ఐడీని తెరవగానే మీ పాఠశాల గదుల్లో బాంబులు అమర్చామని గుర్తు తెలియని అంగతకులు పంపిన సందేశాన్ని చూసి అప్రమత్తమయ్యారు. పాఠశాలకు చేరుకున్న విద్యార్థులను వెంటనే బస్సులు, ఆటోలలో తమ ఇళ్ళకు సురక్షితంగా చేర్చారు. తమిళనాడు డిప్యూటీ సీఎం భార్య పేరు మీద దుండగులు తప్పుడు గుర్తింపును సృష్టించి కలకలం రేపారని పోలీసు వర్గాలు తెలిపాయి. బృందాలుగా ఏర్పడి తనిఖీలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు.



మల్కాజిగిరి డీసీపీ పద్మజా ఐపీఎస్, రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్, కుషాయిగూడ ఏసీపీ మహేశ్, సీఐ సైదయ్య, ఎస్సైలు, సీఆర్పీఎఫ్, ఆర్ఎఎఫ్, డీబీ, క్రైం, వివిధ భద్రతా బలగాల పోలీసులు తనిఖీలో పాల్గొన్నారు.

# కైసర్ నగర్ రోడ్ల నిర్మాణానికి 15.50 లక్షలు మంజూరు

**- కూన శ్రీశైలం గౌడ్‌కి ధన్యవాదాలు తెలిపిన కైసర్ నగర్ వాసులు**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామరం 125 డివిజన్ లోని కైసర్ నగర్ లో రోడ్లు అధ్వాన్నంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కైసర్ నగర్ వాసులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున సిసి రోడ్ నిర్మాణానికి 15.50 లక్షలు మంజూరు చేశారు. కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 15.50 లక్షలు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ,



రోడ్లను పరిశీలించడానికి విచ్చేసిన కూన శ్రీశైలం గౌడ్ కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సమస్యలను పట్టించుకోకుండా , పాలనను గాలికి వదిలేశారని కాలనీ వాసులు మండిపడ్డారు. నియోజకవర్గంలో పనులు జరగకుండా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చూస్తున్నారని విమర్శించారు. బస్తీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ తౌసీఫ్, జమీల్ పాషా, జబ్బార్, రాములు, దావూద్, సలీం, రంగయ్య, ఫయాజ్, హబీబ్, భవాని, శ్రీనివాస్, రసూల్, ఖాజా భాయ్, మున్నా, ముక్తార్, అక్రమ్, అలీం, మహబూబ్, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.11 కోట్లతో బీటీ రహదారులు

**మహేశ్వరం, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
త్వరలో రూ.11 కోట్లతో బీటీ రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ డీఈఈ చంద్రకళ తెలిపారు. కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల్లో మంజూరైన మూడు రోడ్ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేపట్టినట్లు చెప్పారు. మట్టి రహదారుల స్థితిగతులను పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేయను న్నట్లు పేర్కొన్నారు. ప్రతిపాదనలు పూర్తి అయిన వెంటే పనులు చేపట్టడానికి టెండర్లు ఆహ్వానిస్తామని వివరించారు. వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి నుంచి రాచూరు తండా వరకు 4.5 కిలో మీటర్ల దూరం రూ.2.5 కోట్లు, కల్వకుర్తి దారిని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ శాఖ డీఈఈ చంద్రకళ మండలం ఎంగంపల్లి నుంచి మార్చాల వరకు నూతనంగా చేపట్టే రోడ్డు నాలుగు కిలోమీర్లు రూ.4కోట్లు, చారకొండ మండలం రాంపూర్ నుంచి చారకొండకు నాలుగు కిలోమీటర్లు రూ. 3.5 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సర్వేలో ఏఈ మణిపాల్ పాల్గొన్నారు.

# మహా పాదయాత్రను జయప్రదం చేయండి

**- అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, సత్యం**

**ఆళ్లపల్లి అక్టోబర్ 22 నినాదం న్యూస్**
ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల ఇరవై ఐదవ తారీఖున జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో భద్రాచలంలో జరిగే మహాపాదయాత్రను జయప్రదం చేయాలని ఆళ్లపల్లి మాల మహానాడు మండల అధ్యక్ష కార్యదర్శులు కరకపల్లి సుధాకర్, వేమూరి సత్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల కుల స్తులపై జరుగుతున్న వివక్షత అలాగే దాడులను ఖండిస్తూ ఈ ఇరవై ఐదొ తారీఖున జరిగే మహా పాదయాత్రలో పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో మాలల ఆత్మ గౌరవాన్ని ఎలిగెత్తి చాటాలన్నారు. ప్రభుత్వాలు వర్గీకరణ పేరుతో మాలకులస్తులకు అన్యాయం చేయాలని చూస్తుందని, మాలలంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.



# వ్యవసాయ కార్మిక సంఘం సెమినార్‌ను విజయవంతం చేయండి

**-కరపత్రాలను విడుదల చేసిన, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య**



**చేవెళ్ల అక్టోబర్ 22(నినాదం న్యూస్):**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేవెళ్ల డివిజన్ స్థాయి సెమినార్‌ను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, బికేయంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య అన్నారు. వచ్చే నెల నవంబర్ 1వ తేదీన చేవెళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరగబోయే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ స్థాయి సెమినార్ కరపత్రాన్ని చేవెళ్లలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి బికేఎంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య కలిసి కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇంటి స్థలాలు లేనివారికి 120 గజాల ఇంటి జాగా ఇవ్వాలని పేదలందరికీ రేషన్ కార్డులు కేటాయించాలని మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు వెంటనే ఇవ్వాలని ఉపాధి హామీ కూలీల పని దినాలను 200 రోజుల పని కల్పించాలని దినసరి కూలీ 600 ఇవ్వాలని ఈ సెమినార్ లో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయబోతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల మంజుల మండల నాయకురాలు స్వరూప ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ కిష్టయ్య సబీర్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం డివిజన్‌లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

**- కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎటువంటి తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి జలమండలి అధికారులకు సూచించారు. మంగళవారం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్‌లో తాగునీటి సమస్యపై జలమండలి మేనేజర్ రోహిణి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి బిజెపి నాయకులు కార్పోరేటర్ రావుల శేషగిరి పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరిగి నీటి సరఫరా విధానమును పరిశీలించారు. నీటి సరఫరా సరిపోవడంలేదని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు సరిపోయే విధంగా నీటిని సరఫరా చేయాలని జలమండలి మేనేజర్ రోహిణికి వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, మురళి, జగదీశ్వర్ రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి టియుడబ్ల్యూజే ఆర్థిక సహాయం

**శేరిలింగంపల్లి అక్టోబర్ 22 (నినాదం) ప్రతినిధి**
శేరిలింగంపల్లి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జే ) శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు రమేష్ సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు శేఖర్ సాగర్ అధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం పి జె ఆర్ స్టేడియంలో మంగళవారం నాడు జరిగింది. ఇందులో జర్నలిస్టుల సమస్యలపై అడిగిన ప్రశ్నలకు వివరించారు. సీనియర్ రిపోర్టర్ పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు కు సంబంధించి ఆయన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడని తెలిసి తక్షణం 50,000 రూపాయలు చెక్కు అందించారు. రిపోర్టర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించి పరిష్కారం చూపేది టియు డబ్ల్యూ జే యూనియన్ మాత్రమే అని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు రమేష్ సాగర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు శేఖర్ సాగర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాధికారంలో వాటా కోసం బీసీలు సమైక్య పోరాటలకు సిద్ధం కావాలి

**-బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు**




**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** తరతరాలుగా అన్ని రంగాల్లో అన్యాయానికి గురైన బీసీలు రాజ్యాధికారంలో వాటా కోసం సమైక్య పోరాటాలకు సిద్ధం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు.మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా సమావేశానికి బత్తిని సదానందం గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే దేశ జన గణనలో బీసీ కులగణన చేపట్టాలని, మంత్రివర్గంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదింప చేయనిచో దేశవ్యాప్తంగా బీసీ ల ఆగ్రహాన్నిచవిచూడవలసివస్తుందని, హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా యుద్ధ ప్రాతిపదికన కులగణన పూర్తి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ప్రసంగిస్తూ బీసీల డిమాండ్స్ పరిష్కరించకుంటే పాలకులకు బీసీల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. అక్టోబర్ 28 హైదరాబాదు లో జరగనున్న బీసీ రాష్ట్ర సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,బీసీ నాయకులు జక్కురాజు గౌడ్,అనుకారి అశోక్, ప్రవీణ్ గౌడ్, రమేష్,కర్రేలక్ష్మణ్, మాలోతు శంకర్ నాయక్, పోచయ్య,బి మల్లయ్య, అంకుషావలి, కోరపల్లి రమాదేవి, దువ్వ కనక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతుల మంజూరు

**-బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**
**-ఆక్యుపెన్సి భవన అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలనలు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** భవన నిర్మాణాల కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్ లు,భవన నిర్మాణాల అనుమతుల కోసం పలువురు దరఖాస్తు చేసిన నేపథ్యంలో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ మంగళవారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని ఎక్సైజ్ కాలనీ, వడ్డేపల్లి, మడికొండ, ఎల్బీనగర్, దేశాయిపేట ప్రాంతాల్లో నిర్మిత ప్రాంతాలను కమిషనర్ పరిశీలించి నిర్మాణాల కోసం నమోదు చేసిన కొలతల వివరాలు క్షేత్ర స్థాయిలో కొలతలు వేసి నిర్ధారణ జరిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సరియైన ధృవ పత్రాలు నమోదు చేసిన కొలతలు క్షేత్ర స్థాయి లో కొలతలతో సరిపోతే అనుమతులు జారీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఎసిపి ఎర్షాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు చేపట్టాలి

**-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 22 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, టిజి ఎంఎస్ఐడిసి, వైద్యులతో సిబ్బంది ఖాళీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మాణానికి అనువైన స్థలం కేటాయింపు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సౌకర్యాలు కల్పన, ఖాళీ పోస్టులు నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చిట్యాల, మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం వైద్య సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, పోస్టులు ఖాళీలపై జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు సంయుక్త నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు.సమీక్షలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్న కలెక్టర్ త్వరితగతిన ప్రక్రియ పూర్తిచేసేలా కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి అనుకూలమైన భూమి కేటాయించాలని సూచించారు.పలు మండలాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాలు తగిన సదుపాయాల లేమితో ఉండటాన్ని పరిగణలోకి తీసుకొని, ఆయా కేంద్రాలకు తక్షణమే అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పన నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా డ్యూటీ రోస్టర్ నిర్వహణను కట్టుదిట్టంగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో రెగ్యులర్గా సమీక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సౌకర్యాలు కల్పనకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఉప కేంద్రాలలో అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తద్వారా జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్ కుమార్, టిజిఎంఎస్ఐడిసి ఏఈ రవికిరణ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ శిక్షణ దరఖాస్తుల గడువు పొడిగింపు

**-జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం**

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 22 నినాదం న్యూస్ :** బ్యాంకింగ్ / ఐ.బి.పి.ఎస్. (పి.ఓ.స క్లర్క్స్) పరీక్షల కొరకు రాష్ట్రానికి చెందిన అర్హులైన ఎస్.సి./ఎస్.టి./బి.సి. అభ్యర్థులకు అందిస్తున్న ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల గడువు ఈ నెల 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ లోగా ఆన్లైన్లో studycircle. cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులను మెరిట్, రిజర్వేషన్ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థి కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలకు మించి ఉండరాదని, ఎంపికైన అభ్యర్థులకు నెలవారి స్టైఫండ్, స్టడీ మెటీరియల్, లాంగ్ నోట్ బుక్స్ ఇతరములు అందించడం జరుగుతుందని, వివరాలకు 040-27540104లో ఉదయం 10.30 గం।।ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు సంప్రదించ వచ్చని, ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గోత్తి కోయ గూడెంలో కమ్యూనిటీ కాంటాక్ట్

**పలిమెల అక్టోబర్ 22(నినాదం న్యూస్):** కమ్యూనిటీ కాంటాక్ట్ పలిమెల లో గోత్తి కోయ గూడెంలో కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా బుధవారం పలిమెల గోతికోయ గూడెం లో జరిగింది. ఈ కార్యక్రమం లో పలిమెల



ఎస్సై శ్రీ తమాషా రెడ్డి మాట్లాడుతూ కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ గూడెం నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని, వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. కొత్తవారు ఎవరు గూడెం లోకి వచ్చిన పోలీసులకి సమాచారం అందించాలని సూచించారు. గూడెం లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అని, వాటిని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలపడం జరిగింది. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పలిమెల తో పాటు సివిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉపాధి కల్పన పథకంపై అవగాహన సదస్సు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం పరిశ్రమలు, సేవా రంగం యూనిట్లు స్థాపించు కోవాలనుకునే వారి కోసం ఈ నెల 23న జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిశ్రమల అధికారి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 లక్షల వరకు బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని, పది లక్షల పైబడిన ఉత్పత్తుల యూనిట్, ఐదు లక్షల పైబడిన సేవా యూనిట్ నెలకొల్పులకు అభ్యర్థులు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని అన్నారు. ఈ పథకం క్రింద 5 లేదా 10 శాతం లబ్ధిదారుల వాటా కాగా 15శాతం నుండి 35శాతం రాయితీలు ఉంటాయని, ఈ క్రమంలో పథకంలోని వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, ఓసి, మహిళలు, వికలాంగులు, మాజీ సైనిక ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## పెండింగ్ బిల్లుల కోసం ఉపాధ్యాయుల నిరసన

**చింతపల్లి, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** డి ఎ,పి ఆర్ సి,పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు



జడ్పిహెచ్ఎస్ వెంకటేశ్వర్ నగర్, చింతపల్లి, గడియ గౌరారం, యుపిఎస్ నెల్వలపల్లి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు సొనగంటి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్ ,లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఐదు డిఏలు, ఏరియర్స్ పెండింగ్ బిల్లులు మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో వృత్తి విద్యలో నైపుణ్యాన్ని సాధించాలి

## -భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 22 నినాదం న్యూస్** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆధునిక శిక్షణా కేంద్రం వర్కు షాపు నిర్మాణ పనులను పరిశీలించి డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి అయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్కు షాపులో ఏర్పాటు చేయనున్న పరికరాలను పరిశీలించారు. పనులకు ప్రత్యామ్నయంగా పరికరాలు ఏర్పాటును పరిశీలించాలని.ప్రిన్సిపాల్ కు సూచించారు. ఎం ఎస్ ఆఫీస్, ఫిట్టర్ ట్రేడ్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. శిక్షణా కేంద్రంలోని సౌకర్యాలు, శిక్షణా విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శిక్షణలో పూర్తిస్థాయిలో మెలకువలు సాదించాలని సూచించారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాల పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులకు శిక్షణా కేంద్రంలో అందుతున్న సదుపాయాలను, నైపుణ్యాలను అడిగి తెలుసుకుని, విద్యార్థుల స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టిందని, ఆధునిక శిక్షణా కేంద్రంలో 6 ట్రేడులల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇట్టి కోర్సుల్లో ప్రవేశాలపై మీ బంధు, మిత్రులకు తెలియచేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలు, సాంకేతికతను మెరుగుపరచడంలో విద్యార్థుల కు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఐటీఐ వెనుకభాగంలో నిర్మిస్తున్న వసతి భవనాన్ని పరిశీలించి అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జాంలా నాయక్, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాస రావు, శిక్షణా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఏసీపికి విజ్ఞాపన పత్రం ఇచ్చిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40 వ డివిజన్ కరిమబాదు లో ఈనెల 30వ తారీఖున ఉర్సు గుట్ట వద్ద నరక చతుర్దశి సందర్భంగా జరుగు నరకా సుర వధ ఉత్సవము లలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బ్యారి క్రేడ్ లను ఏర్పాటు చేయాలని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ అన్నారు. 22వ తారీఖున నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఏసీపి నందిరాం నాయక్ కి కార్యవర్గం వినతిపత్రం ఇవ్వనైనది. నరకాసుర వధ ఉత్సవాలకు దాదాపు 20వేల మంది ప్రజల తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొం టున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించాలని, అధ్యక్షులు మరుపల్ల రవి ఏసిపి నందిరాం నాయక్ ని కోరినారు. ఏసీపి నందిరాం నాయక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ఉత్సవాల్లో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి అవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్,ఆర్గనైజర్ దూడే కొమురెల్లి, కుమార స్వామి, మరుపల్ల శివ, కొమ్ము రాజు, మంద పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఫిజికల్ సైన్స్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజల్వన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...... సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావాలని అనుకున్న విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ ను కళాశాల లైబ్రరీలో అందుబాటులో ఉంచామని తెలిపారు. అదేవిధంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శాస్త్రి, మధుసూదన్ ,వడ్డానం శ్రీను, అశోక్, కృష్ణ, ఉపేందర్,ఎల్లయ్య, నరేష్, బుక్క ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఐపిఎస్ ట్రైనీ అధికారులు



**చింతపల్లి, అక్టోబర్ 22(నినాదం న్యూస్)** మండలంలోని జర్పుల తండాలోని అంగన్వాడి కేంద్రాన్ని ఐడిఇఎస్, ఐపిఎస్, ఐ ఎఫ్ ఓ ఎస్, ఐ ఇ ఎస్,ట్రైనీ అధికారులు మంగళవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా చిన్నారుల పెరుగుదల, ఆరోగ్య లక్ష్మి పథకం, ప్రీ స్కూల్ నిర్వహణ పద్ధతులు, కేంద్రంలోని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించి, అంగన్వాడి ఉపాధ్యాయులు, సూపర్వైజర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్ నాలా (ఐపిఎస్)బీ డి .కుడియారసు (ఐపిఎస్)బీ దిగ్విజయ్ సింగ్ (ఐడిఈఎస్)బీ నివేదన్ (ఐఎఫ్ఓఎస్)బీ పూర్ణిమ సుడెన్ (ఐ ఈ ఎస్)బీలు పాల్గొని అంగన్వాడి కేంద్రాల్లో పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి కవిత, జయమ్మ ,సరిత, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షునిపై కేసు తగదు

## -బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్

**కాటారం, అక్టోబర్ 22, (నినాదం న్యూస్)** : రాజకీయ కక్షతో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షునిపై కేసు పెట్టడం తగదని బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్ నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆసుపత్రిలో మందులు లేవా అని అడిగితే కేసులు పెట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. ఆసుపత్రి వ్యవస్థ గురించి గతంలో పత్రికల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిపారు. దీంతో దానిని అవకాశంగా వాడుకొని కిరణ్ పై అధికార అండదండలతో కేసులు పెట్టడం జరిగిందని ఆరోపించారు. సంబంధిత వైద్యాధికారిణీపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే బాగుండు అనే కోణంలో ఉన్నట్లు కాటారం మండల ప్రజలు ఉన్నట్లు తెలిపారు. అనంతరం వైద్యాధికారిణీపై స్థానిక పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఉర వెంకటేశ్వర రావు, కొంగోర్ల వెంకటస్వామి, గాలి సదవలి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, ఎస్టీసెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు తైనేని సతీష్, మండల నాయకులు జక్కు శ్రావణ్, దుర్గారావు, బాడీ శ్రీశైలం, రామిళ్ల రాజబాపు మానేం రాజబాపు, తదితరులు పాల్గొన్నారు.

# అంధకారపు, అణచివేత, పొరలను చీలుస్తూ ఉదయించిన ఆదివాసి వీరుడు



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** అంధకారపు, అణచివేత, పొరలను చీలుస్తూ ఉదయించిన ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళ వారం కొమురం భీమ్ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో మంత్రి సురేఖ కొమురం భీమ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు కొమురం భీమ్ గొప్ప స్ఫూర్తినిచ్చాడని మంత్రి సురేఖ తెలిపారు. కొమురం భీం ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే తెలంగాణలోని సబ్బండ వర్గాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించేలా ప్రేరణనిచ్చాయని మంత్రి అన్నారు. కొమురం భీమ్ త్యాగాలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే పెదవాగు నది పై కొమురం భీమ్ పేరుతో ప్రాజెక్టును చేపట్టి, ఆయన త్యాగాలను గుర్తించిందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. కొమురం భీమ్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గొప్ప పోరాటం చేసి, నియంతృత్వాన్ని తుదముట్టించి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.కొమురం భీమ్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# కొనసాగుతున్న 9వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ (చీంతగిరి ),చీక్టోబ్ 22 (నినాదం ఘ్యూణు):** త్పలంగాణ శ్కబరిజుల గా మేాుగాంచిు చీంతగిరి వ్రా హరిహాాప్వుత చీజ్యేప్ప ఖ్వామి ఙన్నిదీాుర్ధో 8జు హోజు జుంగళ్క్ హాం కైతం చ్పున్నదాుం కౌుఖాగింది. తొమ్మిదజు హోజు జరిగిు చ్పున్నదాు కాృ్యకజుం్ద్రో దాతలుగా ఖజుమ్మం పట్టణానిక్చ చ్పందిు గోుగుంట్ల వ్రాసాఖు గుహుఖ్వామి జ్యుజుహరించాుూ. దాతల ఙహకాాంతో 48 హోజులదీాటు చ్పున్నదాు కాృ్యకజుం కౌుఖాగుతుందని దాతలు వీజుఫైనా ఉంఖీ; ఙపజీ ఙహకాాాలు చీందించందుకు ద్రాలజీ కమిటీని ఙంప్రదించజులణిందిగా ద్రాలజీ వ్టణు చ్ఘుూ్మన్ కొండపల్లిాఙు త్పలిదీాుూ. కాృ్యకజుర్ధో పందిరి మీాజ్యు, ఐతు ఖోుాు్పంకఖీ;శ్ద్బుర్లు, ప్వతం ఖాపూజీ హెడ్డి , ఈదుల రాజ;బౌ, దండు హుబౌ, గరిడపల్లి ఉపేందుహ్ ,330 జుంది చీజ్యేప్ప ఖ్వాజులు ద్దొన్నాుూ.

# ముని్సపల్ ఉద్యోగిపై దాడి ఘటన 'రాజీ'కీయం



**పెద్దపల్లి,అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** దేవానంది దేవరాజ్ అనే వ్యక్తి తనను కులం పేరుతో దూషించడమే గాక దాడి చేసినట్లు పెద్దపల్లి ముని్సపల్ ఉద్యోగి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేసి 24 గంటల వ్యవధిలోనే వెనక్కి తీసుకోవడం చర్చ నీయాంశమైంది. పెద్దపల్లి పట్టణంలోని 35వ వార్డుకు చెందిన దేవానంది దేవరాజ్ తనపై దాడి చేసి కులం పేరుతో దూషించాడని ముని్సపల్ కార్యాలయం ఆవరణలోనే దాడికి పాల్పడ్డరంటూ ఉద్యోగి గోడిసెల శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. అందులో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే.. బతుకమ్మ పండుగ సందర్భంగా ఎల్ఈడి బల్బులు అమర్నగర్ కూడలిలో బిగించారు. ముని్సపల్ కమిషనర్,ఏ.ఈ.ల ఆదేశాలలో మేరకు శ్రీనివాస్ వాటిని తొలగించి కార్యాలయానికి వచ్చాడు.కౌన్సిలర్ కొడుకు దేవానంది దేవరాజ్ ముని్సపల్ కార్యాలయంలో ఉన్న శ్రీనివాస్ పై దాడికి దిగాడు. ఎవరినడిగి ఎల్ఈడి బల్బులు తొలగించావంటూ ముని్సపల్ సిబ్బంది చూస్తుండగానే దూషిస్తూ దాడికి పాల్పడ్డట్లు శ్రీనివాస్ పిర్యాదులో పేర్కొన్నాడు.ఇదిలా ఉంటే 24 గంటలు వ్యవధిలోనే ముని్సపల్ ఉద్యోగి శ్రీనివాస్ దేవానంది దేవరాజ్ పై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నాడు. ముని్సపల్ ఉద్యోగి పై జరిగిన దాడి ఘటనలో కొందరు కౌన్సిలర్లు జోక్యం చేసుకుని రాజీ కుదిర్చినట్లు ప్రచారం జరుగుతోంది.శ్రీనివాస్ ఫిర్యాదు వెనక్కి తీసుకున్న విషయాన్ని ఎస్ఐ లక్ష్మణరావు ధ్రువీకరించారు. కాగా మరోసారి ఇలాంటి సంఘటన జరగదని 35 వ వార్డు కౌన్సిలర్ తనకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీతోనే తాను ఫిర్యాదు వెనక్కి తీసుకున్నట్లు ముని్సపల్ ఉద్యోగి శ్రీనివాస్ తెలిపారు.

# సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్‌గా మినుపాల ప్రకాష్ రావు

**సుల్తానాబాద్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ గా మాజీ జెడ్పి టి సి,సుద్దాల మాజీ సర్పంచ్, మినుపాల ప్రకాష్ రా వు ను ప్రభుత్వ నియమించింది.ఈ మేరకు ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది.1992 లో సుల్తా నాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా మినుపాల ప్రకాష్ రావురాజకీయప్రస్థానం ప్రారం భించి,1994 లో సుద్దాల ప్రభుత్వ యుపిఎస్ పా ఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికయ్యారు.1 995 లో సుద్దాల గ్రామసర్పంచ్ గాఎన్నికైన తర్వా త తెలుగుదేశం పార్టీలో చేరి 2002 నుండి 2006 వరకు రెండు పర్యాయాలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని గా పనిచేశారు. 2018 లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అప్పటినుండి మండలంలో కాంగ్రెస్పార్టీ పటిష్టతకు,ఎమ్మెల్యే విజ యరమణారావు వెన్నంటి ఉంటూ,2019 లో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకాష్ రావు సతీమణి మిను పాల స్వరూప రాణి జెడ్పిటిసి గా భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు.అలాగే పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ప్రకాష్ రావు ఎ న్నిక,కష్ట కాలంలోపార్టీకి అండగాఉంటూ నిత్యం కార్యకర్తలతో మమేకమై పనిచేస్తూ, అప్పటి అధి కార బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక చర్యలను ఎం డగట్టడంలో,ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నా రు. మొదటి నుండి ప్రతి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం, 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు విజయానికి చేసిన కృషికి,పార్టీకి చే సిన సేవలకు గుర్తించి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గానియమించారు.తనను మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎంపిక చేసిన చింత కుంట విజయ రమణారావు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్య వాదా లు తెలిపారు. సీఎం ఎనమల రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసా య, మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నా గేశ్వర రావు,ఎంపీ గడ్డం వంశీకృ ష్ణకు కృతజ్ఞతలుతెలిపారు

## లైన్స్ క్లబ్ సేవల్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తృతపరచాలి



**ఆసిఫాబాద్ అక్టోబర్ 22(నినాదం న్యూస్ ):**
లైన్స్ క్లబ్లో సేవలు గ్రామీణ ప్రాంత బీద ప్రజలకు అందేటట్లు విస్తృతపరచాలని లైన్స్ క్లబ్, జోన్ చైర్మన్ నాంపల్లి శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని లైన్స్ క్లబ్ భవనంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన జూన్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆసిఫాబాద్, వాంకిడి, కాగజ్నగర్, నజరుల్ నగర్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో సేవా కార్యక్రమాలను విరివిగా చేపట్టాలని తెలిపారు. అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ముఖ్యఅతిథి అబ్దుల్ ఫయాజ్, పరిశీలకులు ఇరుకల్ల ఆంజనేయులు, క్లబ్ అధ్యక్షులు ఉబేద్ బిన్ యాహియా, డైరెక్టర్ రావుల వినాయక్, ఉపాధ్యక్షులు వేణు, ప్రముఖులు పుల్లూరి శంకర్, పీఆర్వో ధర్మపురి వెంకటేశ్వర్లు పాల్గొని సూచనలు చేశారు.

## ముని్సపల్ ఉద్యోగిపై దాడి ఘటన 'రాజీ'కీయం

### 24 గంటల వ్యవధిలోనే ఫిర్యాదు వెనక్కి

**పెద్దపల్లి,అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** దేవానంది దేవరాజ్ అనే వ్యక్తి తనను కులం పేరుతో దూషించడమే గాక దాడి చేసినట్లు పెద్దపల్లి ముని్సపల్ ఉద్యోగి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేసి 24 గంటల వ్యవధిలోనే వెనక్కి తీసుకోవడం చర్చ నీయాంశమైంది. పెద్దపల్లి పట్టణంలోని 35వ వార్డుకు చెందిన దేవానంది దేవరాజ్ తనపై దాడి చేసి కులం పేరుతో దూషించాడని ముని్సపల్ కార్యాలయం ఆవరణలోనే దాడికి పాల్పడ్డరంటూ ఉద్యోగి గోడిసెల శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. అందులో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే.. బతుకమ్మ పండుగ సందర్భంగా ఎల్ఈడి బల్బులు అమర్నగర్ కూడలిలో బిగించారు. ముని్సపల్ కమిషనర్,ఏ.ఈ.ల ఆదేశాలలో మేరకు శ్రీనివాస్ వాటిని తొలగించి కార్యాలయానికి వచ్చాడు.కౌన్సిలర్ కొడుకు దేవానంది దేవరాజ్ ముని్సపల్ కార్యాలయంలో ఉన్న శ్రీనివాస్ పై దాడికి దిగాడు. ఎవరినడిగి ఎల్ఈడి బల్బులు తొలగించావంటూ ముని్సపల్ సిబ్బంది చూస్తుండగానే దూషిస్తూ దాడికి పాల్పడ్డట్లు శ్రీనివాస్ పిర్యాదులో పేర్కొన్నాడు.ఇదిలా ఉంటే 24 గంటలు వ్యవధిలోనే ముని్సపల్ ఉద్యోగి శ్రీనివాస్ దేవానంది దేవరాజ్ పై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నాడు.

## అనారోగ్యంతో కిరాణ వ్యాపారి మృతి



**కాటారం, అక్టోబర్ 22, నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన మాదారపు రమేష్ అనే కిరాణ వ్యాపారి మంగళవారం అనారోగ్యంతో మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు రమేష్ గత కొన్నేళ్ల క్రితం స్థానిక వ్యాపారి మద్ది సత్యనారాయణ కూతురును వివాహం చేసుకొని ఇక్కడే స్థిరపడ్డాడు. మృతునికి భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ఆకస్మాత్తుగా మృతి చెందడంతో రమేష్ మరణించడం పట్ల గారెపల్లి గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## పట్టణ భరోసా బాట తాత్కాలిక వాయిదా



**బెల్లంపల్లి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ భరోసా బాట కార్యక్రమం ఈనెల 23నుండి నిర్వహించనున్న బెల్లంపల్లి పట్టణ భరోసా బాట కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.మంగళవారం వారు మాట్లాడుతు త్వరలోనే మరో తేదీ ప్రకటించి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో ఐపీఎస్ ట్రైనీ అధికారుల ప్రత్యేక పూజలు



**చింతపల్లి, అక్టోబర్ 22 ( నినాదం న్యూస్) :** మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించడానికి మండలంలోని జర్పుల తండాలో పర్యటిస్తున్న ఐపీఎస్ ట్రైనీ అధికారులు మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన ట్రైనీ అధికారులు, సుమన్ నాలా, డి .కుడియారసు, దిగ్విజయ్ సింగ్, నివేదన్, పూర్ణిమ సడెన్ లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు శాలువాలతో సత్కరించి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

## టిపిటియు మండల అధ్యక్షుడిగా బత్తుల ఉపేందర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):**



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ నూతన్ కల్ మండల అధ్యక్షునిగా బత్తుల ఉపేందర్,ప్రధాన కార్యదర్శిగా సోమగాని రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండలంలోని చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలలో జరిగిన యూనియన్ సర్వసభ్య సమావేశానికి.సంఘ జిల్లా కార్యదర్శి బచ్చుపల్లి శంకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని,అటువంటి సమస్యలను టిపిటియు సంఘం భాధ్యత తీసుకొని తన వంతుగా పరిష్కారం చూపినట్లు చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సమస్య ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన నాలుగు డిఏ లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యాలుగా పనిచేస్తున్న బత్తుల ఉపేందర్ మండల అధ్యక్షులుగా, దిర్శనపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సోమగాని రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ ఎన్నికల అధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ

### -5లక్షల 40వేల చేప పిల్లలు





**కాటారం, అక్టోబర్ 22, నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాటారం మండలానికి సంబంధించిన 6మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలైన గంగపురి, విలాసాగర్, కొత్తపల్లి, ధన్వాడ, రేగులగూడెం, ఇబ్రహీంపల్లి సంఘాలకు 5లక్షల 40వేల ఉచిత చేప పిల్లలను మంగళవారం పంపిణీ చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, కాటారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ రాజబాబు, కొండంపేట సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, వేణు, డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్తోతో పాటు మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిని కలిసిన రీజినల్ రింగ్ రోడ్డు బాధితులు



**చౌటుప్పల్,అక్టోబరు 22(నినాదం న్యూస్):** రీజనల్ రింగ్‌రోడ్డు వల్ల భూములు కోల్పోతున్న చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో కలిశారు.ఈ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్నామని ప్రభుత్వంతో మాట్లాడి అల్కైన్మెంట్ మార్పించాలని లేదా బహిరంగ మార్కెట్ విలువ ద్వారా పరిహారమైన చెల్లించాలని రాజగోపాల్ రెడ్డిని వారు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం ఔటర్ రింగ్ రోడ్డు నుండి 40 కిలోమీటర్ల మేర తీసుకున్నారని, ఉత్తరభాగానికి వచ్చేసరికి ఔటర్ రింగ్ రోడ్డు నుండి 28 కిలోమీటర్ల దూరం మాత్రమే తీసుకున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఉత్తరభాగం ,దక్షిణ భాగం జంక్షన్ చౌటుప్పల్ వద్ద వస్తున్న నేపథ్యంలో భూములు ఎక్కువగా కోల్పోవాల్సి వస్తుందని వీల్కైతే అల్కైన్ మెంట్‌లో మార్పులు తీసుకురావాలని, అది సాధ్యం కానీ ఎడల భూములు కోల్పోతున్న తమకు ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఎంత ధర అయితే ఉందో అంత ధర చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్చించాలని వేడుకున్నారు. ఈ సమస్య తన దృష్టిలో ఉందని త్వరితగతిన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను చర్చిస్తానని రీజినల్ రింగ్ రోడ్డు బాధితులకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.

# నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి

**-నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక**



**కోదాడ, అక్టోబర్ 22(నినాదం న్యూస్):** కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో సంఘ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఆలేటి గోపి, ఉపాధ్యక్షులుగా పిన్నెల్లి మురళి, వినకొల్లు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా సన్నాయిల వీరబాబు గౌరవ అధ్యక్షులుగా గుడిమల్ల శ్రీహరి లను ఎన్నుకున్నారు.రెండు సంవత్సరాల పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కొనసాగుతుందని నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తూ అందరూ ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. అనంతరం నూతన కమిటీని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సురభి నరసయ్య, ఆలేటి సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, పాలూరి సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ ఆలేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన కాపర్ కేటుగాళ్లు

**-కాపర్ వైర్ దొంగతనం చేస్తున్న నిందితులు అరెస్టు**
**-నిందితుల వద్ద 3,60,000 రూ. విలువ గల రెండు క్వింటాల 20 కేజీల కాపర్ వైర్ స్వాధీనం**
**ఐదుగురు నిందితులు**



**కోదాడ, అక్టోబర్ 22(నినాదం న్యూస్):**
కాపర్ వైర్ దొంగతనం చేస్తున్న ఐదుగురు నిందితులను మునగాల పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం కోదాడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో, డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మునగాల మండల గ్రామ శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాలువ పై గల %=%-9 లిఫ్ట్ కలకోవా రైతు రక్షణ కమిటీ ఎత్తిపోతల పథకం లిఫ్టుకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ నందు కాపర్ వైరు దొంగతనం చేసినట్లు లిఫ్ట్ అధికారులు లిఫ్ట్ చైర్మన్ జనవరి నెలలో మునగాల స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. ఈ కేసు విచారణలో కొనసాగుతుండగా మంగళవారం ఉదయం మునగాల ఎస్సై తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారి మొద్దుల చెరువు స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై వస్తున్న ఐదుగురు వ్యక్తులను అనుమానించి అదుపులోకి తీసుకున్నట్టుగా తెలిపారు. వీరిని విచారించగా ఐదుగురు నల్లగొండ జిల్లా నిడమనూరు మండలానికి చెందిన ముప్పారం గ్రామానికి చెందిన కొంచెం కోటేష్, రూపాని గోపి, రూపాని నాగయ్య, వరికోప్పల శ్రీను, కొంచెం విజయ్ ,వ్యక్తులుగా గుర్తించినట్లు తెలిపారు . వీరు అయిదుగురు నల్లగొండ ,సూర్యపేట జిల్లాలలోని కాలవల పై వేసిన ట్రాన్స్ఫార్మర్లను లక్ష్యంగా చేసుకొని రక్కీ నిర్వహించి కాపర్ వైరు ను దొంగతనం చేస్తున్నట్లుగా విచారణలో గుర్తించినట్లుగా తెలిపారు వీరిపై మునగాల, నడిగూడెం ,పెనపహాడ్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదైనట్లుగా తెలిపారు. నిందితులపై గతంలో ఇదే రకమైన కేసులు నమోదైనట్లుగా మిర్యాలగూడం, వేములపల్లి ,నేలకొండపల్లి, త్రిపురవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సైతం ఐదు కేసులలో నిందితులుగా ఉన్నట్లుగా తెలిపారు. అదుపులోకి తీసుకొని నిందితుల వద్ద నుండి మూడు లక్షల అరవై వేల రూపాయల విలువగల రెండు క్వింటాల 20 కేజీల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నట్లుగా , రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లుగా తెలిపారు . ఐదుగురు నిందితులను రిమాండ్ కు పంపించినట్లుగా తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించి రివార్డ్ అందించినట్లుగా వారు తెలిపారు.

# శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి

**చౌటుప్పల్ అక్టోబర్ 22(నినాదం న్యూస్ )** సురమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయము చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరు ఐక్యంగా ఉండి ఆనాదిగా వస్తున్న గౌడ కులస్తులు ఆచారాన్ని పాటిస్తున్న గౌడ కులస్తుల దైవమైన కంఠమహేశ్వర స్వామి,సురమాంబ దేవిల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న గౌడ కులస్తుల దేవాలయానికి చుట్టు సిసి రోడ్డును నిర్మించాలని వారు నన్ను కోరగా వెంటనే అట్టి మహత్కర కార్యక్రమానికి నేను భాగస్వామిని కావడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవిల ఆశీస్సులు గౌడ కులస్తులకు అందరికీ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు అడిగిన వెంటనే కంఠమహేశ్వర స్వామి దేవాలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ, కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్,ఎండి బాబా షరీఫ్, కోయ్యడ సైదులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**చింతపల్లి, అక్టోబర్ 22 (నినాదం న్యూస్) :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయశాఖాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల దుకాణాల స్టాక్ రిజిస్టర్లు , బిల్లులు తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డీలర్లు ఈపాస్ యంత్రాలలో ఎరువుల విక్రయాన్ని విధిగా నమోదు చేయాలని ఆదేశించారు. నాణ్యతలేని ఎరువులు,విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు అదీకృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే పురుగుమందులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పురుగుమందులు, ఎరువులను అమ్మాలని సూచించారు. ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను ప్రదర్శించాలని తెలిపారు.రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖాధికారి పోలిశెట్టి శ్రావణ కుమారి ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



**చౌటుప్పల్,అక్టోబరు 22(నినాదం న్యూస్):** శ్రీశ్రీశ్రీత సురబాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయము చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చెర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చెర్మన్ రాజును మా కంఠమహేశ్వర స్వామి వారిగుడి చుట్టూ సీసీ నిర్మాణం చేయాలని గౌడ సోదరులందరు కలిసిఅడిగిన వెంటనే సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం పట్ల గౌడ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో చౌటుప్పల్ గౌడ సంఘం వైస్ చెర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ, సందగలళ విజయ సతీష్ గౌడ్,ఎండి బాబా షరీఫ్, కోయ్యడ సైదులు, గౌరవ అధ్యక్షులు భతుల లక్ష్మయ్య గౌడ, అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్ ,ఉపాధ్యక్షులు చెవగొని వెంకటేష్ గౌడ్ ,ఊడుగు శ్రీనివాస్ గౌడ్ ,తూర్పునూరి వెంకటేష్ గౌడ్ ,ఉషాకాగుల రమేష్ గౌడ్ ,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఊడుగు మల్లేష్‌గౌడ్, పాలకుల స్వామిగౌడ్, ఊడుగు ఇస్తారు గౌడు ,వర్కాల రవి గౌడ్ ,బొంగు రమేష్ గౌడ్ ,తూర్పునూరు బాబుగౌడ్ ,ఉషాకాగుల శ్రీశైలంగౌడ్, మారుపాకల సైదులు గౌడ్ ,కాసుల వెంకటేష్ గౌడ్ రాజపేట అశోక్ గౌడ్, ఉష్కాగుల నాగరాజు గౌడ్ వర్కాల పాండు గౌడ్ పాల్గొన్నారు.

## చెవిటి వెంకన్నకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి



**తుంగతుర్తి, అక్టోబర్ 22(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని జాతియ యాదవ హక్కుల పోరాట సమితి నాగారం మండల అధ్యక్షుడు బట్టు ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఆయన గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో అంకిత భావంతో పని చేసి పార్టీకి ఎనలేని సేవలను అందించినారు అని కొనియాడారు.పార్టీలో సుదీర్ఘంగా కొనసాగుతున్న ఆయనకి కార్పొరేషన్ పదవిని ఇవ్వకపోవడం అనేది యాదవులందరికీ తీవ్ర అన్యాయం చేసినట్లే అని అన్నారు.

## ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి**



**అల్వాల్, అక్టోబర్22 (నినాదం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ప్రజలతోపాటు కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారంసుభాష్ నగర్ చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలకు హాజరైన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కృష్ణ గౌడ్. శాలువులతో సత్కరించి కేక్ కటింగ్ లో పాల్గొన్నారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, అల్వాల్ సర్కిల్ నాయకుడు నిమ్మ అశోక్ రెడ్డి, శేఖర్ ,సంతోష్ రెడ్డి సుదర్శన్ రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ షో రింగ్ ఎంప్లాయిస్ సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి



**అల్వాల్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** అల్వాల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఎమ్మెల్సీ కోదండరాం సార్ ను వారి స్వగృహం లో కలిసి వారి సమస్యలు తెలిపి ప్రభుత్వం దుష్టికి తెలియజేయాలనీ కోరడం జరిగింది. ముఖ్యం గా ఏజెన్ని ఎవస్తా ఎత్తి వేసి కార్పొరేషన్ ద్వారా జీతాలు ఇవ్వాలని ఆల్వాల్ మునిసిపల్ నాయకులు వేంకటేష్, సాయన్న, రమేష్ , మల్లేష్, జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పట్టీల్ సురేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో కలిసి సమస్యలు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తమ తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా చేయాలని కోరారు

## బాధ్యతల స్వీకరణ..



**మంథని అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఆర్డబ్ల్యూఎస్ ఎఇ గా సిహెచ్. కీర్తన మంగళవారం బాధ్యతలు స్వీకరించినట్లు ముత్తారం ఎంపీ డీవో సురేష్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ప్రణవ్ పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలానికి బదిలీ అయ్యారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవేట్ టిచర్లకు ఆరోగ్య బీమా, జీవిత బీమా వచ్చేలా కృషి చేస్తా

- **ట్రస్మా కుటుంబ సభ్యుడిగా నన్ను గుర్తించండి , మీ వాడిని గెలిపించుకోండి ,**
- **ఓటు వేసి గెల్పించండి సేవకుడిలా పనిచేస్తా..**
- **యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి**




**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్ ).** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలంలోని ప్రవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులతో ముఖ ముఖి కలిసి తమ విలువైన ఓటు సేవ చేసే మీ సేవకుడిగా ఉండే నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగరని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి. అదే విధంగా ఏ విధంగా ఓటర్ నమోదు చేసుకోవాలో కూడా తెలుసుకోవాలి ఓటు యొక్క ప్రాధాన్యతని గుర్తించాలని వివరించారు. మీ అందరికి కూడా నా వాయిస్ ఏంటంటే నన్ను మీరందరూ ఓటు వేసి, ఆశీర్వదించి, ఎమ్మెల్సీ గా గెలిపించి పెద్దల సభకి పంపిస్తే ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్నటువంటి బోధన, బోధనేతర సిబ్బందికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా, జీవిత బీమా, వచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోటి చర్చిస్తానని తెలియ జేశారు.ట్రస్మా కుటుంబ సభ్యుడిగా నన్ను గుర్తించండి , మీ వాడిని గెలిపించుకోండి , మీరు వేసి ఓటు మీకు 6 సం. రాలు సేవకుడిగా ఉంటానన్ని మాట ఇస్తున్నా అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ విషయములో అనేక రకాలైన ఇబ్బందులని యాజమాన్యాలు ఎదుర్కొంటున్నాయి.అదేవిధంగా విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు అందక వారు కూడా అనేక రకాలైనటువంటి ఇబ్బందులని ఎదుర్కొం టున్నారు.మరి అటు యాజమాన్యాలకు, ఇటు విద్యార్థులకు వెంటనే స్కాలర్షిప్స్ అందేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఇప్పటివరకు ఎవరైతే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్ర మంలో తమ ఓటుని నమోదు చేసుకోలేదో వారిని వెంటనే నమోదు చేసుకోవాలని, తనకి తమ సంపూర్ణ మద్దతుని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జనరల్ సెక్రెటరీ ఆంథోనీ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రటరీ సతీష్ కుమార్ , గీత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు





భీమదేవరపల్లి అక్టోబరు 22 (నినాదం న్యూస్) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండ లోని శ్రీ రాజేశ్వరి గార్డెన్ లో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. ఈ రక్త దాన శిబిరం లో భీమదేవరపల్లి మండలము లోని ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహంగా ఈ పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు.

# పిడిఎస్యు స్వర్ణోత్సవ సభలను విజయవంతం చేయండి

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్**

**జమ్మికుంట,అక్టోబర్ 22(నినాదం న్యూస్):** ఉస్మానియా యూనివర్సి టీలోని ఠాగూర్ ఆడిటోరియంలో అక్టోబర్ 24 న నిర్వహించే పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభలను విజయవంతం చేయాలని పిడిఎస్యు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ విద్యార్థులకు పిలుపునిచ్చారు..హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ పిడిఎస్యు 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో అనేకమంది విద్యార్థి రత్నాలు బిగి పిడికిలి జెండా కోసం తమ ప్రాణాలు తృణ పాయం చేశారని కామ్రేడ్ జార్జి రెడ్డి మతోన్మాద కత్తిపోట్లకి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళా శాలలో నేల కొరిగాడని కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ,శ్రీపాద శ్రీహరి నాటి ఎమర్జెన్సీ చీకట్లో నాటి నియంతృత్వ పాలకుల తుపాకి తూటాలకు తమ ప్రాణాలని అర్పించారని కోలా శంకర్ చేరాలు రంగవల్లి స్నేహాలత మారోజు వీరన్న మధుసూదన్ రాజు యాదవ్ , యానాల వీరారెడ్డి రమణయ్య సాంబన్న లాంటి ఎందరో వీరులు తమ విలువైన ప్రాణాలని ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి ఇచ్చి సంస్థని సమున్న తంగా నిలబెట్టా రని అన్నారు.ఏ విద్యార్థి సంఘం కి లేని త్యాగాల చరిత్ర పీడీఎస్ యు సంస్థకి ఉన్నదని తెలియజేశారు. ధ్వంసం అవుతున్న ప్రభుత్వ విద్యారం




గాన్ని కాపాడుకోవ డానికి విద్యా కార్పొరేటికరణకి వ్యతిరేకంగా , కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు కోసం పిడిఎస్యు అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తోంది అని పిడిఎస్యు పోరాట స్ఫూర్తిని వివరిస్తూ అమర వీరుల ఆశయాలని ఎత్తిపడుతూ సంస్థ ఆవిర్భ వించి 50 ఏండ్లు అయిన సందర్భంగా అక్టో బర్ 24 న ఓయూ లోని ఠాగూర్ ఆడిటరి యంలో జరిగే 50 వసంతల స్వర్ణత్సవ సభ లను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభ ను విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కెంసారపు రవితేజ, నాయకులు కొయ్యడ బాబు, ఎండి అస్లాం, శీను విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యం గౌడ్ కవిత సంకల్నాని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..

**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** పట్టణానికి చెందిన ప్రజాకవి రచయిత సామాజికవేత్త మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు,, తత్వవేత్త ఆధ్యాత్మిక గురువు నాగుల సత్యం గౌడ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన కవితా సంకలనం.. పోలీసు అమరవీరులు పోషించిన పాత్ర, తరతరాలకు తరగని చరిత్ర... అనే కవిత సంకనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, ఇందుకు ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో మెదిలి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. పోలీసులు సమాజానికి రక్షణ కవచం లాంటివారని అందుకే ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహించి, ప్రజలతో మమేకమయి, ప్రజల రక్షణ కొరకు అహర్నిశలు శ్రమిస్తు, శాంతి భద్రతలు కాపాడుతున్న పోలీసుల పాత్ర సమాజంలో అతి కీలకమైంది అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు ప్రజలు సహకరిస్తూ నిజాయితీగా ఉండాల న్నారు. ప్రతి ఒక్కరూ సేవా భవాన్ని లవర్చుకొని సమాజసేవలో భాగస్వాములై, నవభారత నిర్మాణానికి పునాదిగా నిలవాలని సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ విలువైన పౌరులుగా ఎదిగినప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందన్నారు . ప్రతి ఒక్కరూ అంటరాని స్వార్థాన్ని వదులు కున్నప్పుడే మహాత్ములు, మహనీయులు ఔతారు అన్నారు. అనంతరం ఆవిష్క రించిన పోలీస్ అమరవీరుల కవిత సారాన్ని, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారికి సత్యం గౌడ్ ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వోద్నల రాములు, మార్క్ అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# నవంబర్ 4 నుంచి'టాస్క్' సెంటర్ లో శిక్షణ తరగతులు

## అక్టోబర్ 30 లోపు అభ్యర్థులు పేరు నమోదు చేసుకోవాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్22( నినాదం)** పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 నుంచి ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన సంస్థ గా పేర్కొన్నారు. 2022- 2024 వరకు డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. టాస్క్ ద్వారా కనీసం 10 రోజుల సాఫ్ట్, ఇంటర్వ్యూ , ఐటీ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంగ్లీషు, ఇతర టెక్నికల్ స్కిల్స్ పెంచేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. శిక్షణ తరువాత ప్లేస్ మెంట్ డ్రైవ్ చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9533308928 నందు సంప్రదించాలని సూచించారు.

### మాల్యాపూర్‌లో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్కాపూర్ దగ్గర యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ కు చెందిన ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రం నిర్వహించనున్నట్లు తెలిపారు ఆపరేషన్ ధియేటర్, 50 కుక్కలను ఉంచడానికి అవసరమైన బోన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించిన 4 వేల కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు బర్త్ కంట్రోల్ సెంటర్ ఉంచిన తరువాత విడిచిపెట్ట నున్నట్లు తెలిపారు.

### నవంబర్ 15 నుంచి జాతీయ రహదారి నిర్మాణ పనులు

మంచిర్యాల- వరంగల్ ఫోర్ లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15 నుంచి ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.జిల్లాలో ఇప్పట వరకు పూర్తి చేసిన భూములను జాతీయ రహదారుల అధారిటీకి అప్పగించామని తెలిపారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన



**ఎద్దపల్లి,అక్టోబర్ 22(నినాదం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మథర్ తెరిస్సా ఇంజనీరింగ్ కలా శాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పెద్దపల్లి ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ రామగుండం ఏసిపి నర్సింహులు ఆదేశాల మేరకు,పెద్దపల్లి సీఐ అనిల్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ,మథర్ తెరిసా ఇంజ నీర్ కళాశాలలో చదువుతున్న విద్యర్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటిం చాలని సూచించారు.అలాగే ఇతరు లకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**సుల్తానాబాద్, అక్టోబర్ 22(నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘట న సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ శివా రులో జరిగింది. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్ర కారం ఎలిగేడు మండలం కట్టకింది పల్లె గ్రామా నికి చెందిన రవీందర్ రెడ్డి కరీంనగర్ నుండి స్వగ్రా మమైన కట్టకింది పల్లెకు ద్విచక్ర వాహనంపై వెళు తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టి అ క్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పో స్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించామని ఎస్సై తెలిపారు.

# యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్ టి ఐ కమిటీ ఎన్నిక



**జమ్మికుంట, అక్టోబర్ 22(నినాదం న్యూస్):** యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్ టి ఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ, మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.. హుజురాబాద్ పట్టణ కమిటీ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్ర శేఖర్, కో కన్వీనర్ పశువుల స్వామి, పట్టణ సలహాదారు కాగిత రాములు, మండల కమిటీ కన్వీనర్ బెల్లి సతీష్, కో కన్వీనర్ మొలుగురి మొగిలయ్య, మండల కమిటీ సలహాదారులు బండ లక్ష్మారెడ్డి ,నియోజకవర్గం కో కన్వీనర్ కేదాసి శ్రీధర్, నియోజకవర్గ కోకన్వీనర్ పోలెపాక విల్సన్, సలహాదారుల కంకణాల జనార్దన్ రెడ్డి లకు నియామక పత్రాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో తులసి లక్ష్మణమూర్తి, సంధ్యాల వెంకన్న, గూడూరు చైతన్య రెడ్డి పాల్గొన్నారు

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

**మంథని అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం పోతారం గ్రామంలో రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించగా అక్రమంగా నిలువ చేసిన సుమారు 5 నుంచి 6 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై ముత్తారం ఎస్సై గోపతి నరేష్ వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం రాలేదని సమాచారం వచ్చిన అనంతరం అక్రమంగా నిల్వ చేసిన ప్రజా పంపిణీ బియ్యాన్ని విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# ఈడబ్ల్యూస్ రిజర్వేషన్ తో బీసీలకు అన్యాయం.

## జీవో నెంబర్ 29 రద్దు చేయాలి: బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్



**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్తో అడుగడుగున బీసీలకు అన్యాయాలు జరుగుతున్నాయని, అగ్రకులాల జనాబే లెక్కలు లేనప్పుడు, అగ్రకులాల్లో ఉన్న పేదలను ఏ విధంగా గుర్తిస్తారని ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్లు కట్టబట్టడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణలో జరుగుతున్న ప్రతి రిక్రూట్మెంట్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రంలో అన్యాయంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని గ్రూప్ వన్ నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని అన్నారు, బీసీలు మునుపటిలా లేరని సంపూర్ణ చైతన్యంతో ఐక్యమత్యంతో పోరాటాలు చేస్తామని బీసీలకు అన్యాయాలు జరుగుతే ఉపేక్షించేది లేదని అన్నారు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీలకు నష్టం చేసే కార్యక్రమాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు, వెంటనే ఆ చర్యలు మానుకోవాలని కోరారు. బీసీలు సంఘటితశక్తిగా పోరాటం చేయాలని పిలిపనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నాయకులు పంజాల రేవంత్, కూరపాటి రామచంద్రం, సాగర్, రుతిక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించిన జోనల్ కో ఆర్డినేటర్ ఫర్ నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ డాక్టర్ శిరీష పటేల్



**జగిత్యాల, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎండి సమీయుద్దీన్ ఆధ్వర్యంలో జోనల్ కో ఆర్డినేటర్ ఫర్ నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ డాక్టర్ శిరీష పటేల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారిని మాట్లాడుతూ లెప్రసీ కేసులు అంతకంతకు పెరుగుతున్నాయని వాటిపైన తగిన శ్రద్ధ చూపించి చికిత్స అందేలాగా చేయాలని సూచించారు. అంతేకాకుండా నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ అనగా డెంగ్యూ, చికెన్ గున్యా, లెప్రసీ, లింఫాటిక్ ఫైలేరియాస్ రకాల వ్యాధులు ఉన్నాయని వాటిపైన ప్రజల్లో తగిన అవగాహన కల్పించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో లెప్రోసి కేసులు ఎన్ని ఉన్నాయి? వాటికి సరిపడా మెడిసిన్ ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు పెన్షన్ డబ్బులు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగుముఖం పట్టడానికి కృషిచేసిన వైద్య సిబ్బంది సేవలను హర్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎండి సమియుద్దిన్, జిల్లా ఉపవైద్యా ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ ఫర్ టీబీ ,లెప్రసీ, అండ్ హెచ్ఐవి ఎయిడ్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ, సి హెచ్ ఓ గట్టు శ్రీధర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి అవారి శ్రీధర్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్ ను కలిసిన గౌడ శ్రేణులు



**సుల్తానాబాద్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఎన్నికైన అం తటి అన్నయ్య గౌడ్ ను హృదయ పూర్వకంగా జిల్లా గౌడ శ్రేణులు కలిసి పూల బొకే అందజేసి శా లువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో మెరుగు హనుమం తు గౌడ్,వంగ శ్రీనివాస్ గౌడ్, బాలసాని స్వామి గౌ డ్, కోట రవి గౌడ్ అశోక్ గౌడ్ సురేందర్ గౌడ్ గడ్డం రవి గౌడ్,తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ,పైడిపల్లి రామ్మూర్తి గౌడ్,జైపూర్ శ్రీనివాస్ గౌడ్ గున్నల శ్రీధర్ గౌడ్, సం తోష్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్,తదితరులు పా ల్గొన్నారు.

## ప్రమాద రహిత బొగ్గు గనిగా రామగుండం

## ఓసిపి -1అవార్డు అందుకున్న ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ




**8ఇంక్లైన్ కాలనీ, అక్టోబర్ 22 (నినాదం) :** ప్రమాద రహిత బొగ్గు గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఇచ్చే ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల అవార్డుకు సింగరేణి రామగుండం-3 ఓసిపి -1 (ఎక్స్ టెన్షన్ ఫేజ్-2) గని, ఇల్లందు జవహర్ ఖని-OCP ఎంపికైంది. న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సతీశ్ చంద్ర దూబే చేతుల మీదుగా మంగళవారం సింగరేణి రామగుండం ఓసిపి- 1 ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ అవార్డును అందుకున్నారు. సింగరేణి సంస్థకు చెందిన రెండు గనులు రక్షణలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు పొందడం పట్ల ఐఎన్టియూసి కేంద్ర కమిటీ సభ్యుడు గడ్డం తిరుపతి యాదవ్, నాయకులు వర్షం వ్యక్తం చేశారు.